## భూ సేకరణను నిలిపివేయడం రైతుల విజయం

**పరిగి నవంబర్ 29 ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురి చేసినా, తొమ్మిది నెలల పోరాటంలో లగచర్ల రైతులు విజయం సాధిం చారని పాత్లావత్ గట్ట్యా నాయక్ ఎల్.హెచ్. పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకటనలో తెలిపారు.. రాజ్యాంగ బద్ధంగా ఎన్నో పోరాటాలవల్ల భూ సేకరణ ను ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, రైతులకు మద్దతుగా పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి, భారత్ ముక్తి మోర్చా, బీఎంపీ పార్టీ సామాజిక ప్రజా సంఘాల ను కలుపుకొని రాజ్యాంగ బద్ధంగా నిరంతరం రైతులకు అండగా ఉన్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయం సేకరించాలన్నారు. లంబాడి రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, విడుదల చెయ్యాలన్నారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుల, బీఎంపీ వికారా బాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధా న కార్యదర్శి గోవింద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, మూడవత్ బాబ్య నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## బిఆర్ఎస్ పోరాటంతోనే లగచర్ల భూములపై సర్కారు వెనకడుగు : మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ సర్కార్ ప్రజల చేతుల్లో అబాసుపాలైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడం లేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి ప్రజల మన్ననలనుపొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలయిని, జైలులో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరోమారు రుజువైందని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలను తిప్పి కొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

# అడ్డదారిలో ప్రైవేటు వెంచర్..

### ప్రభుత్వ భూమిలో అక్రమ రోడ్డు నిర్మాణం..
### డిటిసిపి అనుమతులు గోరంత..నిర్మాణాలు కొండంత
### 112 ఎకరాల్లో వెంచర్, ఫామ్ ల్యాండ్
### అన్నీజరుగుతున్నా కన్నెత్తిచూడని అధికారగణం

**వికారాబాద్,నవంబర్ 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు బడా బాబులు కన్నేస్తారు. చూసిందే తడువు కబ్జా చేయడమే తరువాయి. ప్రభుత్వ భూమిని కాపాడాలన్న ధ్యాస అధికారుల్లో కరువైంది. వారు ఇచ్చే మామూళ్ళకు లోపబడి కొందరు అధికారులు అటువైపు కన్నెత్తి చూడరు. మంరికొందరు నిజాయితీగల అధికారులు అటు వైపు వెళ్ళిన బాడా బాబు కనీసం వారిని లోపలికి సైతం రానివ్వరు. ఇంతటి ధౌర్జన్య కాంధ వికారా బాద్ మండల పరిధిలో జరుగుతుందంటే అవాక్కవ్వాల్సిందే. వివరాల్లోకి వెళ్లితే..వికారాబాద్ మండలం సిద్దులూరు పాయగా రెవె న్యూ పరిధిలోని 176,90,217 సర్వే నెంబర్‌లలో నగరానికి చెందిన ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి దాదాపు 120 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. దానిలో 112 ఎకరాల్లో వెంచర్, ఫామ్ ల్యాండ్ నిర్మాణాలు చేపట్టాడు. ఈ వెంచర్, ఫామ్ ల్యాండ్ నిర్మాణాలలో అనేక అక్రమాలు దాగి ఉన్నాయి. మొత్తం 112 ఎకరాల్లో ఫామ్ ల్యాండ్, వెంచర్‌ను అన్ని హంగులతో నిర్మిస్తున్నట్లు కర పత్రాలు వేసి అర చేతిలో స్వర్గం చూపిస్తూ అక్రమంగా ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఫామ్ ల్యాండ్ అమ్మితే అధికారుల నుంచి ఇబ్బంది ఉంటుందని భావించి, సుమారు 20 ఎకరాల వరకు డీటీసీపీ అనుమతులు పొంది వెంచర్‌ను ఏర్పాటు చేశారు. మిగతా 92 ఎకరాల్లో ఫామ్ ల్యాండ్ ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతున్నారు. అధికారులు ఇదే అదనుగా నిర్వాహకులు గజాల్లో అమ్మకాలు జరిపి, గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ ఆదాయానికి సైతం గండికొడుతున్నారు. వెంచర్‌కు ఏ మాత్రం తీసిపోకుండా రోడ్లు, డ్రైనేజీ, ఇతర నిర్మాణాలు సైతం ఫామ్ లాండ్‌లో చేపడుతున్నారు. ఫామ్ లాండ్‌లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదనే నిబంధనలు ఉన్న..ఆ నిబంధనలు తుంగలో తొక్కి ఫామ్ లాండ్ ఉన్న స్థలంలో కచ్చ లే అవుట్ మాదిరి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, ప్లాట్ల నెంబర్లు వేసి హద్దు రాళ్ళు సైతం ఏర్పాటు చేశారు. కేవలం 20 ఎకరాల్లో డిటిసిపి అనుమతి తీసుకొని, ఏకంగా 92 ఎకరాలను అభివృద్ధి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఎవరైనా వెంచర్‌కు సంబందించి అనుమతులపై ప్రశ్నిస్తే, డిటిసిపి లే అవుట్ కొంత భాగం తీసుకున్నామని, మిగితాది ఫామ్ ల్యాండ్ అని సమాదానం చెబుతున్నారు. మొత్తం 112 ఎకరాల్లో లీగల్ వెంచర్ మాదిరి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఫామ్ ల్యాండ్‌లో నిర్మాణాలు చేపట్టరాదని గతంలో సంబంధిత అధికారులు కొన్ని నిర్మాణాలను కూల్చి వేయడం జరిగింది. వాటిని తిరిగి పునఃర్ నిర్మించి యధావిధిగా వారి రియల్ వ్యాపారాన్ని మూడు పువ్వులు..ఆరు కాయలు అన్న చందంగా అభివృద్ధి చేసుకుంటున్నారు.



శిల్ప అరన్య వెంచర్, ఫామ్ ల్యాండ్ ముఖ ద్వారం



ప్రభుత్వ భూమి లోంచి వేసిన రోడ్డు

### మా దృష్టికి రాలేదు..విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం : డిపిఒ, జయసుధ

సిద్దులూర్ పాయగా రెవె న్యూ పరిధిలో కొనసాగుతున్న వెంచర్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల విషయం తమ దృష్టికి రాలేదని, క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు విచారణ చేసి చర్యలు చేపడతామని జిల్లా పంచాయితీరాజ్ అధికారి జయసుధ వివరణ ఇచ్చారు. వెంటనే క్రింది స్థాయి అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశించనున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, ఎంతటి వారయినా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### దర్జాగా ప్రభుత్వ భూమిలోంచి రోడ్డు నిర్మాణం

వెంచర్‌కు డీటీసీపీ అనుమతులు పొందేందుకు ప్రభ్వు భూమిలోంచి ధర్జాగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ భూమిలో నుండి బీటీ రోడ్డు నిర్మించడంతో అప్పుడున్న జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు స్పంధించి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రోడ్డు ు తొలగించారు. ఈ అక్రమ రోడ్డు నిర్మాణం దాదాపు అర కిలోమీటరు మేరా ఉంటుందని, 4 ఎకరాల మేర ప్రభుత్వ భూమిలో నుంచి వేశారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



ఫామ్ ల్యాండ్ లో చేపట్టిన నిర్మాణాలు



దామగుండం అడవిని పరిశీలిస్తున్న అధికారులు

## దామగుండం అడవిలో చెలరేగిన మంటలు

**పూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని దామగుండం అడవిలో మంటలు చెలరేగడంతో పలువురు అటవీ ప్రేమికులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. ఈ అడవి 3వేల పైచిలుకు విస్తీర్ణంతో ఉండగా, ఈ మధ్యకాలంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. అయితే ఈ నిర్ణయంవల్ల ఇక్కడి అటవీ సంపద నష్టమవ్వడంతో పాటు వివిధ రకాల జీవరాసుల మనుగడకు ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని ఈ ప్రాంత ప్రజలనుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, దేశరక్షణకోసం ఏర్పాటుచేసే ఈస్టేషన్‌వల్ల ఏలాంటి ప్రమాదాలు ఉండవని వివరిస్తూ ప్రభుత్వాలు భూమిని కేటాయించిన అనంతరం గతనెల రోజుల కింద రాడార్‌స్టేషన్‌కు కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు వచ్చి సంయుక్తంగా భూమిపూజ చేశారు. ఇదిఇలా ఉండగా గురువారం అకస్మాత్తుగా అడవిలో మంటలుచెలరేగడంతో పలు అనుమానాలకు దారితీస్తోంది. అడవిలో ఉన్న చెట్లను నరకకూడదని గతనెలరోల కింద పలు అటవీ సంరక్షణ సంఘాల అద్వర్యంలో ఆందోళనలు చేపట్టిన నేపద్యంలో అడవిలో చెట్లకు ఎలాంటి హాని చేయకుండా అవసరం ఉన్నచోటనే తొలగించి నిర్మాణాలు చేపడుతామని నేవీ అధికారులు హామీ ఇచ్చారు. అయితే గురువారం అకస్మాత్తుగా చెలరేగిన మంటలవల్ల దీనికి కారణం ఎవరు? నేవీ అధికారులా? లేక ప్రమాదావషత్తు జరిగిన సంఘటనా అని ఈ ప్రాంత ప్రజలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ పరిశీలన

గురువారం పూడూరు మండలం దామగుండం అడవిలో జరిగిన అగ్నిప్రమాదాన్ని అంచెనా వేసేందుకు జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దామగుండంలో చెలరేగిన మంటలవ్ల పెద్ద నష్టంఏమి జరుగలేదని వివరించారు.

## సర్కార్ అసమర్థతతో హస్టళ్లలో ఫుడ్‌ఫాయిజన్

### బిజెపి నాయకుల అరెస్ట్..విడుదల

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం బిజెవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఫుడ్‌పాయిజన్ బాధపడుతున్న విద్యార్థులకు మద్దతుగా బిజెపి ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఘట్‌కేసర్ పోలీసులు శుక్రవారం ఉదయమే పలువురు నాయకుల ఇళ్లకు వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు మేడ్చల్ జిల్లా యువమోర్చ కార్యదర్శి కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, కార్యకర్తలు భాస్కర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, సాయిలు, రాములులను అరెస్ట్ చేయగా పీఎస్ ఆవరణలో వారు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత కారణంగా సంక్షేమ హస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందక ఫుడ్‌పాయిజన్ సంఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. పాఠశాలలో ఉండి చదువు కోవాల్సిన విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతున్నారని, హస్టళ్లలో వంటపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. హస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారంపై ఎవరు కూడా శ్రద్ద చూపకపోవడంతో వంట నిర్వహకులు ఇష్టానుసారంగా భోజనం వడ్డిస్తున్నారని, ప్రభుత్వ హస్టళ్లపై సీఎం, మంత్రులు ఇకనైనా శ్రద్ద వహించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# లగచర్ల ఫార్మా భూసేకరణ నోటిఫికేషన్ రద్దు..



కొడంగల్ లో నిర్వహించిన జిల్లా భూ సదస్సు (ఫైల్)

**దుద్యాల్, నవంబర్ 29, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, పులిచర్లకుంట తండా, రోటిబండ తండా గ్రామాలలో ఫార్మా కంపెనీ కోసం భూసేకరణ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణకు ఈ నెల11వ తేదీ రోజు లగచర్ల గ్రామానికి జిల్లా కలెక్టర్ మిగతా అధికారులు వెళ్లిన సందర్భంగా అధికారులపై రైతుల దాడి ఘటన పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం ఫార్మా కంపెనీ కోసం భూసేకరణ నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేసింది. ఫార్మా కంపెనీ భూసేకరణను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన చేయడంతో సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం ఫలితంగానే ప్రభుత్వం ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని విరమించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, లగచర్ల,

### సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం హర్షం

హకీంపేట్, రోటి బండ తండా, పులిచెర్ల తండా ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం 1374 ఎకరాలు భూ సేకరణ చెయ్యాలని ప్రభుత్వం భావించినప్పటి నుండి ఫార్మా భూ సేకరణకు వ్యతిరేకంగా రైతులకు మద్దతుగా సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్‌లో 500 మంది రైతులతో జిల్లా భూ సదస్సు నిర్వహించి రైతుల ు సంఘటితం చేయడం జరిగిందని గుర్తు చేశారు. పోలేపల్లి ుండి హకింపేట పాదయాత్ర, దీక్షలు, గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించి రైతులకు రైతు కుటుంబాలకు భరోసా కల్పించామన్నారు. అనేక విధాలుగా పోరాటాలు నిర్వహించమన్నారు. ఈ నెల 11న జరిగిన లగచర్ల ఘటన అనంతరము సిపిఎం వామపక్ష రాష్ట్ర అగ్రనాయకులు గ్రామాలను సందర్శించి రైతు కుటుంబాలను పరామర్శించి వాళ్లకు వారి కుటుంబాలకు భరోసా కల్పించి, గ్రామాల్లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులు ఫార్మ కంపెనీకి రైతులు భూములు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పరిస్థితుల ు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి, సీఎం ు ప్రభుత్వాన్ని పునరాలోచించే విధంగా చేసిన సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఫలితంగా ఫార్మా భూసేకరణ నోటిఫికేష ్ల రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘము హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. భవిష్యత్తులో రైతులకు, పజలకు ఏ సమస్యలు వచ్చిన ఈ రకంగా సంఘటితంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.

## కలకొండ మోంట్ క్రాఫ్ట్ వెంచర్‌లో ప్రభుత్వ భూమి..?

### ప్రభుత్వ భూమిలోనే వెంచర్ ముఖద్వారం..?
### "వార్త కథనానికి కదిలిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు
### వెంచర్ లో ఉన్న చెరువు కట్టను సందర్శించి వివరాల సేకరణ

**మాడ్గుల, నవంబర్ 29 ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని కలకొండ శివారులో ఆమనగల్లు చారకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మోంట్ క్రాఫ్ట్ వెంచర్‌లో చెరువు కట్ట ధ్వంసం తో పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలకొండ రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 210,211,212,219,220,222లలో సుమారు 30 ఎకరాలలో ఈ వెంచర్ ను ఏర్పాటు చేశారు. కాగా సర్వేనెంబర్ 222 ను ఆనుకొని ఉన్న సర్వేనబర్ 230లో ప్రభుత్వ భూమి ఉంది. ఆమనగల్లు చారకొండ ప్రధాన రహదారిపై ఉన్న ఈ వెంచర్ లోనికి వెళ్లడానికి వెంచర్ యాజమాన్యం గత ప్రభుత్వ పెద్దల సహకారంతో రెవెన్యూ అధికారులను లోబర్చుకొని సర్వేనెంబర్ 230 లోని ప్రభుత్వ భూమిని కొంత భాగాన్ని ఆక్రమించుకొని వెంచర్ ప్రధాన ముఖ ద్వారం నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంచర్ నిర్వాహకులు వారి సొంత లాభాపేక్షతో చెరువు కట్టను ధ్వంసం చేయడంతో పాటు చెరువు అలుగు, ముఖద్వారం ముందు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటుంటే ప్రభుత్వ ఆస్తులను రక్షించవలసిన అధికార యంత్రాంగం వెంచర్ నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వెంచర్ లో జరుగుతున్న కుంట కట్ట ధ్వంసం, అలుగు ఆక్రమణ విషయంపై ఈనెల 27న వార్త దినపత్రికలో " జలవనులపై రియాల్ నజర్ "అనే శీర్షిక ప్రచురితమైన వార్తకు మండల రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించారు. తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి గురువారం వెంచర్ ని పరిశీలించారు.

## ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిడిఎంఎ ప్రధాన కార్యాలయం నుండి పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ టీ.కే. శ్రీదేవి ప్రజాపాలన విజయోత్సవాలపై అదనపు కలెక్టర్లు, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ, ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిల్లో సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా విద్యుత్తు దీపాలతో ప్రధాన కూడళ్ళు, కార్యాలయాలను అలంకరించాలని ఆయన తెలిపారు.

## బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నిరసన

**వికారాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడుల ు వెంటనే ఆపాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బంగ్లా హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్‌కుమార్, శ్రీదర్ రెడ్డి, నరోత్తంరెడ్డి, అంజిరెడ్డిలు మాట్లాడుతూ, ఏ దేశంలో అయితే మైనారిటీలు సంతోషంగా ఉంటారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని నిత్యం వేదికల మీద చెప్పే సెక్యులర్ పార్టీల నాయకులకు, బంగ్లాదేశ్ మైనారిటీలు హిందువుల పై జరుగుతున్న మారణ కాండ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడులు చూసైనా హిందూ సమాజం మారక పోతే భవిష్యత్తులో హిందువుల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. హిందూ సమాజం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు అంజిరెడ్డి, యాదగిరి, శివరాజ్, అనిల్ యాదవ్, చరణ్‌రెడ్డి, సాయిక్రిష్ణ ముధిరాజ్, రాజేందర్ గౌడ్, సాయిగౌడ్, కరణం కిషోర్, శనిగరం నరేందర్‌రెడ్డి, మహందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్‌లో నిక్షిప్తం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కలెక్టర్ ఎన్యూమరేటర్‌కు పూర్తి సమాచారాన్ని ఇచ్చి,స్వయంగా ఫారం పిలప్ చేసి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో కుటుంబ సర్వే పూర్తయిందని, డేటా ఎంట్రీ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో డేటాఎంట్రీని చేపట్టం జరిగిందని, మున్సిపాలిటీలలో డాటా ఎంట్రీని చేసేందుకు కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో కనీవినీ ఎరుగని అభివృద్ధి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### పాలమూరు రైతు పండగకు తరలిన రైతాంగం
### బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, నవంబరు 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పాలమూరు రైతు సదస్సు పండగకు రైతులతో కలిసి ఆర్టీసీ బస్సుల్లో కార్యక్రమానికి తరలివెళ్లారు. మూడు రోజుల పాటు జరగనున్న సదస్సులో ఆధునిక వ్యవసాయ పద్దతులు, లాభదాయకమైన వ్యవసాయం, వివిధ పంట ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కార్యక్రమం రూపొందించిందని ఎమ్మెల్యే మీడియాకు వివరించారు. నియోజకవర్గం నుండి సదస్సుకు పెద్దఎత్తున రైతులు, శ్రేణులు, వ్యవసాయ, మార్కెట్ అధికారులు పెద్దఎత్తున తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంటల బీమాను ఎత్తివేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటల బీమా పథకాన్ని పునరుద్దరించిందని అన్నారు. పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ప్రభుత్వం రూ.1300 కోట్లు కేటాయించిందని అన్నారు. అంతేకాకుండా వరిసాగులో దేశంలోనే మొదటి స్థానం తెలంగాణ ఆక్రమించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగుచేయగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని, గతంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రైతుకు 2 లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. ఈ పథకం ద్వారా 22.22 లక్షల మంది రైతు కుటుంబాలకు దాదాపు రూ.17,870 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ ఏడాదిలో ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం రూ.10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిందని అన్నారు. రైతుల ధాన్యం అమ్మి నెలల కొద్దీ ఎదురుచూడకుండా డబ్బులు వేగంగా చెల్లించి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. ఇక పంటల బీమా పునరుద్దరణ కూడా చేస్తున్నామని అన్నారు. రైతు నేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని వీడియో కాన్ఫరెన్సుల ద్వారా రైతులతో ప్రభుత్వం నేరుగా మాట్లాడే ప్రక్రియకు ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కార్‌లో కేటాయించిన నిధులు రైతు రుణమాఫీకి రూ.17,869 కోట్లు, రైతుబంధుకు రూ.7,625 కోట్లు, రైతుబీమాకు రూ.1455 కోట్లు, పంటల బీమాకు రూ.1300 కోట్లు, ఉచిత విద్యుత్‌కు రూ.10,444 కోట్లు, 2023-24 సంవత్సరానికి గాను ధాన్యం కొనుగోళ్లకు రూ.10,547 కోట్లు, అదేవిధంగా ఆయా నిధులను పరిశీలిస్తే రూ.54,280 కోట్లు ప్రభుత్వం వివిధ పథకాలకు కేటాయించిన నిధుల గురించి ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, చంద్రశేఖర్, గోవర్ధన్ గౌడ్, చల్లా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



పాలమూరు రైతు సదస్సులో మంత్రులు తుమ్మల, ఉత్తమ్‌లతో ఎమ్మెల్యే శంకర్

# ఫార్మాసిటీ భూసేకరణ రద్దు గిరిజనుల విజయం

### ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్
### షాద్‌నగర్‌లో ఎల్‌హెచ్‌పిఎస్ సంబరాలు

**షాద్‌నగర్, నవంబరు 29 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, రోటీబండ తండా ఫార్మాసిటీ భూసేకరణకు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయడం గిరిజనుల పోరాట విజయమని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాంబల్ నాయక్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల భూసేకరణను రద్దు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం తీసుకోవడాన్ని ఎల్‌హెచ్‌పీఎస్ స్వాగతిస్తుందని అన్నారు. షాద్‌నగర్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ప్రభుత్వ నిర్ణయంపై సంబరాలు జరుపుకున్నారు. భూసేకరణ రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్ల భూసేకరణ నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిందని హర్షం ప్రకటించారు. రోటీబండ తండా, మైసమ్మగడ్డ తండా, తదితర తండాలకు సంబంధించిన గిరిజన మహిళలు రాజీలేని పోరాటం చేసి ప్రభుత్వంపై విజయం సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆయా గిరిజన తండాల మహిళలకు, ప్రజలకు ఉద్యమాభివందనాలు తెలియజేస్తుందని అన్నారు. ఏదైనా సమిష్టిగా పోరాడితేనే విజయం వరిస్తుందని అన్నారు. రెండు వేల ఎకరాల భూసేకరణ జరుగుతున్న తరుణంలో ఇది రద్దు కావడం శుభ పరిణామమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచిందని అన్నరు. అదేవిధంగా తండాల్లో విధించిన 144 సెక్షన్‌లను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు ఇస్లావత్ చందర్ నాయక్, సబావత్ లక్ష్మణ్ నాయక్, విస్లావత్ చందు నాయక్, లక్ష్మణ్ నాయక్, మోహన్ నాయక్, బాబురాజ్ నాయక్, రవి నాయక్, జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సంబరాలు జరుపుకుంటున్న ఎల్‌హెచ్‌పీఎస్




పోలీసులు అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులు

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**నవాబుపేట నవంబర్ 29,ప్రభాతవార్త :** సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అంధించడంలో ప్రభుత్వం విఫలమైయుందని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయాలని భావించిన నేపథ్యంలో ఎస్ఐ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమై ఆహారాన్ని అంధించే వరలకు ఉధ్యనిస్తామని అరెస్టులతో ఉధ్యమాన్ని ఆపలేరని అన్నారు. ఈ అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యదర్శి సార జగన్, జాయిట్ కన్వీనర్ సింగపురం రమేష్, మండల ఇంచార్జి సోమనోళ్ళ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, కోశాధికారి శేఖర్‌రరెడ్డి, బూత్ అధ్యక్షులు వేణుగోపాల్, లక్ష్మన్, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారని వారు తెలిపారు.

## అన్ని మతాల సారం ఒక్కటే ..

### అయ్యప్ప సన్నిధిలో వెల్లి విరిసిన మత సామరస్యం
### అన్నప్రసాదప్రభు ఖాజా పాషాను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాదంలో మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి తదితరులు

**నందిగామ నవంబర్ 29 ప్రభాతవార్త** హమ్ సబ్ ఏక్ హై.. కులాలు వేరైనా.. మతాలు వేరైనా అన్ని మతాల సారం ఒక్కటేనని షాద్నగర్ మాజీ చెవులపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండలంలో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో సీనియర్ పాత్రికేయుడు ఖాజాపాషా స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అయ్యప్ప పూజల్లో పాల్గొన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ముస్లింలలో సోదరా భావం పెంపొందించడంలో సీనియర్ పాత్రికేయుడు ఖాజపాష కృషి అందరికీ ఆదర్శప్రాయం అన్నారు ఈ కార్యక్రమంలో కేశం పెట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మాజీ జడ్పీటీసీ వెంకటరామరెడ్డి,షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్. చంద్రపాల్ రెడ్డి, దేపల్లె అశోక్ గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, బి.జంగయ్య గౌడ్, తుమ్మల నరసింహులు, శ్రీకాంత్ గౌడ్, హరిజీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్ట్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**తాండూరు టౌన్ నవంబరు29,ప్రభాతవార్త :** తెలంగాణ గణిత ఫోరం పక్షాన తాండూర్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రభుత్వ పాఠశాల జిజెసిలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి వి.శ్రీనిధి జిహెచ్ఎస్ పాఠశాల, ద్వితీయ బహుమతి ఐశ్వర్య జడ్పిహెచ్ఎస్ పాఠశాల కరణ్‌కోట్,తృతీయ బహుమతి ఎం.భాను ప్రసాద్ జిహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాల విద్యార్థులు అందుకున్నారు.తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి వి.ప్రియాంక జిహెచ్ఎస్ (జిజెసి),పాఠశాల,ద్వితీయ బహుమతి యు మహేశ్వరి జిహెచ్ఎస్ ,తృతియ బహుమతి శ్రావణి జిహెచ్ఎస్ విద్యార్థులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ వెంకటయ్య, వీరేశం,కరుణామయుడు,ఆశాలత,తదితరులు పాల్గొన్నారు

### మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**ఆమనగల్లు, నవంబర్ 29, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేతన పెండింగ్ గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆమనగల్లు మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం కార్మికులు స్థానిక మండల మానవ వనరుల కేంద్ర కార్యాలయం వద్ద సిఐటియుతో కలిసి నిరసన వ్యక్తం చేసి బిల్లులు విడుదల చేయాలని కోరుతూ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సాయికుమార్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆందోళన కారులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ప్రభుత్వ నిరాదరణకు గురవుతున్నారని పరావేదన వ్యక్తం చేశారు సకాలంలో బిల్లులు విడుదల కాక కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. వంట గ్యాస్ సబ్సిడీ, కాటన్ యూనిఫామ్, సామాజిక భద్రత, ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు షరతులు లేని బ్యాంకు రుణాలను ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో అక్షయ స్వచ్ఛంద సంస్థ పాత్ర లేకుండా ప్రభుత్వం హామీ ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పద్మ, సీతమ్మ పాల్గొన్నారు.

## ఆరు కిలోల డ్రై గంజాయి పట్టివేత

### ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ద్వారా గంజాయి తరలిస్తున్న ఇద్దరి నిందితులు

**శామీర్‌పేట, నవంబరు 29, ప్రభాతవార్త** శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు వద్ద సర్వీస్ రోడ్డున గంజాయిని బైక్‌పై తరలిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకుని వారి నుంచి ఆరు కిలోల డ్రై గంజాయిని శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కీసర వైపున నుంచి శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లికి ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు నిఘా పెట్టి బైక్‌పై వెళ్తున్న ఆ ఇద్దరిని పట్టుకుని వారి నుంచి ఆరు కిలోల డ్రై గంజాయిని పట్టుకు న్నట్లు తెలిపారు. అయితే ఓడిస్సా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లాకు చెందిన వ్యక్తి రాజు సీల్, మరొక వ్యక్తి తుర్కపల్లి గ్రామానికి చెందిన షేక్ సైదులు వారి విలాసవంతమైన జీవితం కొరకు వచ్చె జీతం సరిపోక ఈ విధంగ గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. రాజుసీల్ ఓడిస్సాలోని ఏజెన్సీ నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇక్కడ షేక్ సైదులుతో కలిసి ఎక్కువ రేట్‌కు అమ్ము కుంటున్నామని చెప్పారని పోలీసులు వివరించారు. ఈ గంజాయిని శామీర్‌పేట పోలీస్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్, శామీర్‌పేట ఎస్ఐ దశరథ, సిబ్బంది కలిసి పట్టుకున్నట్లు తెలిపారు.శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



జెండాను ఎగరవేసిన మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



దీక్షాదివస్‌లో పాల్గొన్న నందారం అశోక్ యాదవ్



మాజీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్



నందిగామలో జెండా ఆవిష్కరించిన గులాబీ పార్టీ నాయకులు.

# ఘనంగా దీక్షాదివస్

**కడ్తాల్, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే, ఈ మేరకు ఇవాళ కడ్తాల్ మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ యాదయ్య హరిచంద్ నాయక్ సులోచన సాయిలు శ్వేతాబునాద్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమోళి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ జంగయ్య లక్ష్మణాచారి నరసింహ కృష్ణ వెంకటేష్ వినోద్ మహేష్ శ్రీను అంజి జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ యాదయ్య మల్లేష్ పవన్ జంగయ్య రమేష్ సురేష్ శ్రీకాంత్ సాయి హంజాద్ కృష్ణయ్య పాండు రాజు గణేష్ లింగం పవన్ వెంకటయ్య మహేష్ రాజశేఖర్ సుమన్ జగన్ సక్రు గణేష్ మురళి భాస్కర్ పాల్గొన్నారు.

### నందిగామలో..

**నందిగామ నవంబర్ 29 ప్రభాతవార్త** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో రాష్ట్ర సాధనకై ప్రాణ త్యాగానికి తెగించిన ఆమరణ నిరాహార దీక్షా కార్యక్రమాన్ని పురస్కరించుకొని, శుక్రవారం నందిగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేశారు.ఈ వేడుకల్లో మాజీజెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయల రామన్న,గోవింద్ అశోక్, జట్ట కుమార్,మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్లజనా ర్ధన్ రెడ్డి, చేగూర్ పిఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విట్టల్, నాయకులు బండ రాజు, దారసురేష్, తుప్పుడు కిష్టయ్య, పాలమాకుల పెంటయ్య, భూపాల్, కొమ్ము వెంకటయ్య, చెన్నయ్య, ఆవుల ఆంజనేయులు, జంగి లికుమార్, చేగూర్ శేఖర్,ఎర్రగారిస్వామి తదితరులున్నారు.

### కేసీఆర్ దీక్ష వల్లే ప్రత్యేక తెలంగాణ

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ కోసం మాజీ సీఎం కేసీఆర్ దీక్ష చేయడం వల్లే ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నామని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం శంషాబాద్‌కు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, ఆరీఫ్, కమ్మరి శ్రీను, సత్యనారాయణ, దర్శన్, అంజయ్య తదితరులు ఉన్నారు.

### శంషాబాద్ తరలిన టిఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి నవంబర్ 29, ప్రభాతవార్త :** బిటిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దీక్ష దివస్‌లో భాగంగా శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం శంషాబాద్ లో నిర్వహిస్తుండ డంతో తలకొండపల్లి మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, రైతు కమిటీ మాజీ అధ్యక్షులు దసరత్ నాయక్‌ల ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి బి ఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు

### మరో ఉద్యమానికి సిద్ధం : అశోక్ యాదవ్

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** 15వ దీక్షా దివస్‌ను పురస్కరించుకొని శంషాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. ఇందులో భాగంగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన యువనేత నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్, చటాన్‌పల్లి ప్రాంతాల నుంచి భారీ ఎత్తున యువత దీక్షాదివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా నందారం అశోక్ యాదవ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన రోజు ఇదేనన్నారు. గత పదేళ్లలో తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో తీసుకెళ్లారన్నారు. మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, ఆ దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలపై ఉద్యమించేందుకు బీఆర్ఎస్ నాయకులంతా సిద్ధంగా ఉన్నామన్నారు.

## తూంకుంట రోడ్డు వెడల్పు బాధితుల ఆందోళన

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 29, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తూంకుంట రోడ్డు వెడల్పు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంటలో రాజీవ్‌రహదారిన రోడ్డుకు ఇరువైపుల రోడ్డు వెడల్పు 200ఫీట్లతో ఏర్పాటు చేయటానికి రోడ్డుకు ఇరువైపుల ఉన్న షాపులకు, భవనాలకు సంబంధిత అధికారులు మార్కింగ్ ఇవ్వటంతో ఈ రోడ్డు వెడల్పులో భూములు, ఆస్థి,షాపులను కోల్పోతున్న బాధితులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలోని జూబ్లిబస్‌స్టేషన్ నుంచి తూంకుంట గ్రామ శివారు ఓఆర్ఆర్ సర్కిల్ వరకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టటంతో ఈ రోడ్డు వెడల్పు వల్ల అన్ని విధాల నష్టపోనున్నామని, రోడ్డు వెడల్పును తగ్గించాలని, లేదా ప్రత్యామ్నాయం చూపాలని పలువురు బాధితులు కలెక్టరేట్‌కు విచ్చేసి డిమాండ్ చేశారు. తూంకుంటలో మెయిన్‌రోడ్డుకు ఇరువైపుల షాపులు, ఇళ్ల రోడ్డు వెడల్పు పనులతో కోల్పోవటం జరుగుతుందని బాధితులకు న్యాయం చేయాలన్నారు. రోడ్డు వెడల్పు నిర్మాణం విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని బాధితులు కోరారు. గతంలో మాజీ సిఎం వైఎస్ఆర్ హయాంలో తెలంగాన స్పోర్ట్స్ స్కూల్ ప్రక్క నుంచి 300ఫీట్ల రోడ్డు ఏర్పాటు కోసం గతంలో సెక్రటరియేట్ క్వార్టర్స్ వారి కోసం రోడ్డు స్థలం మంజూరు ఉన్నందున తూంకుంట వద్ద ఈ రోడ్డు వెడల్పు పనులు చేసే బదులుగా టిజిస్పోర్ట్స్ స్కూల్ పక్క నుంచి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని, లేదా రోడ్డు వెడల్పు పనులు తగ్గించాలని, బాధితులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. దీనికి సంబంధించి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అధికారి శంకర్‌కుమార్‌కు బాధితులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి తెలియజేస్తామని వారిని తూంకుంటకు రావాలని కలిసి కోరనున్నట్లు బాధితులు కె.సుభాష్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి,పలువురు పేర్కొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**పరిగి నవంబర్ 29 ప్రభాతవార్త :** బిజెపి సంయుక్త మోర్చాల ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్, దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ ముట్టడికి తరలి వెళ్తున్న పరిగి బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ , గురుకులాల్లో కల్తీ ఆహారంవల్ల అస్వస్థతకు గురై విద్యార్థుల ప్రాణాలు పోతుంటే, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని,పలు హాస్టళ్ళలో విద్యార్థులు పాముకాటుకు గురి అయిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడానికి వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేశారని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు... బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల కృష్ణ రెడ్డి ,ఉగ్ర నరసింహ,శ్యామ్ సుందర్ ,రాజు లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

## అత్యధికంగా ధాన్యం దిగుబడి

### -పరిగి మార్కెట్ కార్యదర్శి విజయ్ కిషోర్

**పరిగి నవంబర్ 29 ప్రభాతవార్త:** పరిగి మున్సిపల్ పరిధిలోని రైతు పండగ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ సెక్రటరీ విజయ్ కిషోర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పరిగి కేంద్రానికి అత్యధికంగా ధాన్యం దిగుబడి జరిగిందని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు.. వికారాబాద్ జిల్లాలో మూడు లక్షల 30 వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చిందని, పరిగి ప్రాంతంలో 28 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ,ఐకెపి, డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని, రైతులు ధాన్యాన్ని దళారుల దగ్గర అమ్మి మోసపోవద్దని అన్నారు .. ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.

### ఉత్సాహంగా వనభోజన కార్యక్రమం

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం వనబోజన కార్యక్రమాన్ని అహాళదకరంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఆటపాటలతో చిందులేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరు కలిసికట్టుగా బోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌కమార్, పీడి ప్రవీణ్‌కుమార్, నరేష్, శేఖర్, శ్రీశైలం , రామస్వామి, నాగేశ్వర్‌రావు, ఉషాకిరన్, ఉమా మహేశ్వరి, అశ్విని, ఇందిరా, రాధిక, కవిత, చందు, రమేష్ తదితరులు ఉన్నారు.

### ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 29,(ప్రభాతవార్త):** విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితె ఉన్నత ఫలితాలు సాదించవచ్చని విద్యాస్వేచ్ఛ పౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్షా నిర్ధేషన చేసుకుని ముందుకు సాగాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండ ఉండాలని అన్నారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పాఠశాల ప్రదానోపధ్యాయుడు వెంకట్‌రెడ్డి, మాజి సర్పంచ్ భూపాలచారి, శేషగిరిరావు, పూర్ణచంద్రరావు, మంజుల, సురేష్‌కుమార్‌రెడ్డి, కృష్ణ, రమేష్, విష్ణు, చంద్రకళ, శ్యామల, రత్న, మంజుల, సుజాత, ఉమామహేశ్వరి, నవనీత, యాదమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

### యూజర్ ఫ్రెండ్లీ ట్రేడింగ్ యాప్ అగ్నిక్

వినియోగదారులు సులభంగా ట్రేడింగ్ చేసుకునేందుకు వీలుగా యూజర్ ఫ్రెండ్లీ ట్రేడింగ్ యాప్ అగ్నిక్‌ను ప్రవేశ పెట్టినట్లు మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ హోల్‌టైమ్ డైరెక్టర్ సీఏ జషన్ అరోరా తెలిపారు. ఈ యాప్ ట్రేడింగ్, ఇన్వెస్టింగ్‌కు అత్యంత అనుకూలంగా ఉంటుందన్నారు. భారతదేశ రిటైల్ ఇన్వెస్టర్ బేస్ వేగంగా వృద్ధి చెందుతుందన్నారు.

## ఆరోగ్యం,ఆహార భద్రతను కాపాడేందుకు చర్యలు

### ఆర్ఆర్‌టీమ్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి
### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 29, ప్రభాతవార్త**

ఆహారం, భద్రతను, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాల్లో ఆహార విషపూరిత సంఘటనల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ అన్ని ఇన్సుస్ట్యూట్స్ ఆఫ్ ప్రివెంటీస్, మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, ఫుడ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించారు. దీనిలో భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ప్రతిపాదించిన ఫుడ్‌సేఫ్ట్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ అమలుపై చర్చించటం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడేందుకు ర్యాపిడ్ రెస్పాన్స్‌టీమ్ ఏర్పాటు ద్వారా ఆహార విషపూరిత సంఘటనలను సమర్ధవంతంగ నిర్వహించటం, నివారించటమే లక్ష్యంగ రూపొందించటం జరిగిందని అన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులుగా ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్ఆర్‌టీ సభ్యులు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ జగన్నాధం, డిసిహెచ్ఎస్ డాక్టర్ సునిత, డిఇఓ విజయకుమారి, గురుకుల పాఠశాలల కమిషనర్ రజనీకాంత్, జిల్లా సామిజిక,గిరిజన అధికారి వినోద్‌కుమార్, ఫుడ్‌సేఫ్టీ డాక్టర్ మల్లీశ్వరిలు పాల్గొన్నారు. జిల్లా సంబంధిత అధికారులు ఆర్ఆర్‌టీ సభ్యులు సమన్వయంతో ఉంటూ ఆరోగ్యం,ఆహార భద్రత, పలు విషయాల్లో వ్యూహాలను రూపొందించి ఆచరణలో పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

### జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ

**ఇబ్రహీంపట్నం నవంబర్ 29 ప్రభాతవార్త :** ఇటీవల మరణించిన గురుకుల విద్యార్థుల మరణాలపై హైకోర్టు సెట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దొంతగోని శివకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకుల హాస్టల్లో విద్యార్థుల మరణాలపై, అదేవిధంగా విద్యార్థుల సమస్యలపై హై కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా అడుకుందో అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని విమర్శించారు. గురుకులాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు నానా కష్టాలు పడుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని.. ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారని తెలిపారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ..విద్యకు మంత్రి లేడని ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం విద్యార్థుల గురించి కనీసం పట్టించుకోకుండా నాణ్యతలేని భోజనం పెడుతున్నారన్నారు. ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, జాయింట్ సెక్రెటరీ గుంజ నవీన్, అజయ్, సన్నీ, మోనిక, వాని, స్వాతి, సుప్రియ, ప్రీతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**మాడ్గుల, నవంబర్ 29 ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ సమస్యల పరిష్కారానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అసిరెడ్డిపల్లిలో గతంలో పలుసార్లు 11 కెవి వైర్లు ఇళ్లపై ఉన్నాయని పలుసార్లు తమ దృష్టికి తీసుకురావడంతో శుక్రవారం ఆసిరెడ్డిపల్లి లో పర్యటించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ మాట్లాడారు అసిరెడ్డిపల్లిలో ట్రాన్స్ఫార్మర్ మార్చి 11 కెవి వైర్ అని గ్రామం మధ్యలో నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య కార్యనిర్వాణ అధ్యక్షులు శిరసావాడ శ్రీనివాస్, కిసాన్ సెల్ నాయకులు కొండల్ రెడ్డి, తోలు జంగయ్య, కృష్ణయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో దీక్షా దివస్

**శంకర్‌పల్లి, నవంబర్ 29,ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి శంకర్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, శేరిగూడ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు,నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడోత్సవాలకు సహకరించిన వారికి సన్మానం

**తలకొండపల్లి, నవంబర్ 29,ప్రభాతవార్త :** శుక్రవారం ఏబివిపి తలకొండపల్లి శాఖ టీం 27 28 తేదీలలో విద్యార్థులకు క్రీడోత్సవాలు నిర్వహించినందుకు సహకరింసిన సిఎల్.శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తితీజుశి నగర కార్యదర్శి యంగిరాజు,నాయకులు కట్టు మల్ల విజయ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి నవంబర్ 29,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఈదమ్మ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారు మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి ఆర్థికసాయంగా 3000/ రూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయ కులు రాములు గారు నగేష్ గారు మహేష్ కుమార్ అంజయ్య లక్ష్మయ్య శ్రీను శేఖర్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రైతు మేళ, రైతు సదస్సుకు తరలిన రైతులు



**తలకొండపల్లి , నవంబర్ 29,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లో నేడు జరిగే రైతుమేళ రైతు సదస్సుకు తలకొండపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు తరలివెల్లారు.మండల వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో మండల రైతులు తరలి వెళ్లారు. మహ బూబ్‌నగర్ లోని భూత్పూరులో జరిగే రైతు సదస్సులో రైతులకు సంబం ధించిన అధునాతన వ్యవసాయ విధానాలపై వివరణలు వ్యవసాయ అనుబంధ రంగాలైన పరిశ్రమలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మాజీ వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి, రేణురెడ్డి, మచ్చేందర్,షెట్టి రాజు, బత్తుల అంజయ్య,కృష్ణ రెడ్డి, సొస్పరి శ్రీను,జక్కుల మల్లేష్,డేరరంగుల శ్రీశైలం, కుమ్మరి చంద్రమోళి, మెకా నిక్ శ్రీను,బోయ కిషన్,రమేష్,ఎదుల వెంకటయ్య, రఘుమా రెడ్డి, రైతులు చిన్న హరిమోహన్ రెడ్డి, మాధు కృష్ణ రెడ్డి, ఆశోక్ రెడ్డి, తిరుపతి రెడ్డి,యాదగిరి రెడ్డి,తిరుపతి రెడ్డి,శ్యామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### రైతులు జీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పశువైద్య అధికారి డాక్టర్ స్రవంతి**

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** రైతులు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నుంచి మూగజీవాలను రక్షించుకోవాలని పశువైద్య అధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, కక్కులూర్ గ్రామాల్లో గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రామాల్లో పారుడు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు టీకాలు వేయనన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

### అయ్యప్ప నామస్మరణతో మర్మోగిన కుర్వగూడ

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** స్వామియే శరణం అయ్యప్ప అంటూ కుర్వగూడ గ్రామం మర్మోగింది. షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో గురువారం రాత్రి కేరళ వాయిద్యాల మధ్య గ్రామంలో శోభయాత్రగా స్వాములు అయ్యప్ప శరణుఘోష చెబుతు, నృత్యాలు చేస్తూ, అయ్యప్పస్వామి పడి పూజ కన్నులపండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లికార్జున్‌గౌడ్, స్వాములు, గ్రామస్థులు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి రైతు సదస్సు...రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం

**దుద్యాల్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి రైతు సదస్సును బొంరెస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు, మండలం వ్యవసాయ అధికారి జి.తులసి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో రాష్ట్రస్థాయిలో రైతు సదస్సులు నిర్వహించటం జరుగిందని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖకు సంబంధించి 150 వరకు ప్రదర్శనలు (స్టాల్స్ రూపంలో) ఉంటాయని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించి నూతన పరికరాలు, ఆవిష్కరణలను ప్రదర్శనకు ఉంచుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లడానికి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు మండల కేంద్రం నుండి బస్సు బయలు దేరుతుందని అన్నారు. కార్యక్రమానికి వెళ్ళలేని రైతులు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంను బొమ్రాస్‌పేట రైతు వేదిక నందు మధ్యాహ్నం 2 గంటల నుంచి వీక్షించవలసిందిగా రైతులకు తెలియజేశారు.

### కేశంపేట మండల అధ్యక్షునిగా జర్పుల రాజు నాయక్

**కేశంపేట నవంబర్ 29 ప్రభాతవార్త** లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షునిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జర్పుల రాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ తనపై నమ్మకంతో నన్ను నాలుగవసారి లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పచెప్పినందుకు నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అహర్నిశలు కృషిచేసి అందరిని ఒక తాటి పైకి తీసుకొస్తానని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు లంబాడి



దీక్ష దివస్‌కు బయలుదేరుతున్న నాయకులు

## ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తాం

**ఘనంగా బీఆర్ఎస్ దీక్ష దివస్....**

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో మరోమారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన దీక్ష దివస్ కార్యక్రమానికి కొత్తూర్ మున్సిపాలిటీ, మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించి దీక్షా దివస్ కార్యక్రమానికి భారీగా బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడేందుకు మరోసారి సంకల్పదీక్ష చేపట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించి తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని కేసీఆర్ మలుపు తిప్పారన్నారు. దీక్ష దివస్ ద్వారా ఉద్యమ స్ఫూర్తిని పునరుద్ధరించి, రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేయాలని పార్టీ నాయకుల పిలుపు మేరకు ఈకార్యక్రమం తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది పడిందనే ఉద్దేశ్యంతో ఈ దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ ఈటె గణేష్, కడంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండే కృష్ణయ్యయాదవ్, జోగు బాల్‌రాజ్, వడ్డే బాలయ్య, టి.శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, బండి కృష్ణ, రమేష్, రాజశేఖర్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## హాలో మాల... ఛలో హైదరాబాద్



మాట్లాడుతున్న మాల సంఘం నాయకులు

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :** కొత్తూర్‌లో మాలమహానాడు నేతల సమావేశం డిసెంబర్ 1న మాల సింహాగర్జనకు సన్నాహాలు. కొత్తూర్ మండల కేంద్రంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాలల ఆత్మగౌరవం కోసం.... అంబేద్కర్ వారసులుగా తెలంగాణ మాలలు గౌరవప్రదంగా ఉండాలంటే డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు భారీ సంఖ్యలో తరలిరావాలని షాద్‌నగర్ నియోజకవర్గం మాల మహానాడు ఇంచార్జీ డాక్టర్ బుచ్చయ్య పిలుపునిచ్చారు. మాల సింహాగర్జన జన సమీకరణ కోసం మాల సంఘం ప్రముఖులను కలిసి సింహగర్జన విజయవంతం కోసం తీసుకోబోయే చర్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ నాయకులు భీష్వరామకృష్ణ, నర్సింలు, రాంచంద్రయ్య, మహేశ్, బ్యాగరి యాదయ్య, దారలింగం, ఏకుల వెంకటయ్య, బ్యాగరి రాజు తదితరులు ఉన్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూళనపై అవగాహన




అవగాహన సదస్సులో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది

**ఆమనగల్లు, నవంబర్ 29, ప్రభాతవార్త:** కుష్టి వ్యాధి నిర్మూళనలో అవలంభించవలసిన పద్దతులపై ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూళన కార్యక్రమం సంధర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 2 నుండి 15వరకు ఇంటింటికి తిరిగి చేపడుతున్న సర్వే సంధర్భంగా కుష్టువ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తిస్తారని మండల వైద్యాధికారి పరీక్షిత్ నరేంద్ర తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూళన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈసంధర్భంగా కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే ప్రక్రియపై ఆశవర్కర్లకు అవగాహన కల్పించారు. అలాగు డిసెంబర్ 2న రంగారెడ్డి జిల్లా కందుకూరు పట్టణంలో కోత, కుట్టు లేని ఎన్ఎస్‌వి నాస్‌కాల్ప్ వేసక్టమీ( మగవారికి కు.ని) ఆపరేషన్ శిబిరం ఉంటుందని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు మహిమూన బేగం, హెచ్ఈఓ తిరుపతిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పూజ



పాపిశెట్టి రాముశ్వేతను సన్మానిస్తున్న అయ్యప్పస్వామి భక్తులు

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండపై శుక్రవారం అయ్యప్పస్వామి పూజ అత్యంత భక్తిశ్రద్దల మధ్య ఘనంగా జరిగింది. పూజలో అయ్యప్పమాలధారణ భక్తులతోపాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము శ్వేత దంపతులు అయ్యప్పత పూజను ఏర్పాటు చేశారు. ఈసంధర్భంగా భజనలు, కీర్తనల ఆలాపనలు, ప్రత్యేక పూజలతో ఆప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. అనంతరం అయ్యప్పకొండపై ఉన్న స్వాముల సన్నిదానంలో అన్న ప్రసాద కార్య క్రమం కొనసాగించారు. ఈమేరకు స్వాములు పాపిశెట్టి రాముశ్వేత దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్వాములు బండ కృష్ణ, అశోక్, నర్సింహ్మా, వడ్డెరాజు, జెజ్జాయిల గిరి, యాదగిరి, మొక్తాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**శంకర్‌పల్లి, నవంబర్ 29,ప్రభాతవార్త :** కెసిఆర్ అంటే ఒక పేరు కాదు. ఒక పోరు అని పదవి త్యాగాలతో ఉద్యమాలు మొదలుపెట్టి. ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్ మాత్రమే అని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని,రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని శంకర్ పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు, శుక్రవారం దీక్ష దివాస్ సందర్భంగా శంకర్ పల్లి పట్టణ ప్రధాన చౌరస్తాలో బి ఆర్ఎస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి నాయకులతో కలసి ఆవిష్కరించారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాజు నాయక్, మాణిక్ రెడ్డి, పాపారావు, మాజీ సర్పంచులు సత్యనారాయణ,ప్రభాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

# కొత్తూర్ జ్యోతిబాపూలే చౌరస్తాలో ట్రాఫికర్..

**రోడ్డును ఆక్రమిస్తున్న అడ్డా కూలీలు**
**అవస్థలు పడుతున్న వాహనదారులు**
**పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**





రోడ్డుపై తిష్టవేసిన దినసరి కూలీలు

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :** అడ్డా కూలీలతో ప్రధాన చౌరస్తా నిండిపోవడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డుపై ఎటు చూసిన అడ్డా కూలీలు తిష్టవేయడంతో వాహనదారులకు ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదు. ఈ తంతు ప్రతిరోజు కొత్తూర్ మున్సిపాలిటీలోని జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద జరుగుతుంది. మున్సిపాలిటీలో హైదరాబాద్=షాద్‌నగర్,కొత్తూర్=పెంజర్ల, కొత్తూర్ నుండి జేపీ దర్గా వెళ్లేందుకు ఏకైక మార్గం కొత్తూర్ పూలే చౌరస్తా. అయితే ఇక్కడ ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు అడ్డ కూలీలు తిష్ట వేస్తున్నారు. దీంతో వాహనదారులు ఆ చౌరస్తా నుంచి బయటపడడానికి క్రమించాల్సి వస్తుంది. ప్రతిరోజు ఈ తంతు జరుగుతున్న ట్రాఫిక్ పోలీసులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఈ ప్రాంతం ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ద్విచక్రవాహనదారులు తరచూ కిందపడిపోతున్నారు. స్కూలుకి వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులకు సమయానికి చేరుకోవడం కష్టతరమైంది. ఎంతోమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ప్రమాదాలు జరుగుతున్నా కూడా ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కనీసం కూలీలను పక్కకు జరగాలని సూచించడానికి గాక ఈ ప్రాంతానికి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపట్టడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నిత్యం వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా నిస్సహాయంగా చూడడం అప్రజాస్వామిక చర్య, రహదారిపై నిలబడే కూలీలకు ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్, పోలీస్ అధికారులపై ఉందని స్థానికులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలను చిన్నచూపు చూడకుండా, తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మార్కెట్ కమిటీకి నూతన చైర్ పర్సన్‌గా నియమితులైన ఎ.సులోచన కృష్ణారెడ్డిని కాంగ్రెస్ యువ నాయకులు అర్జున్ లక్ష్మణ్, దిలీప్‌లు శాలువాలతో సన్మానించారు. శుక్రవారం చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి స్వగృహంలో ఆమెను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా మంచి అవకాశం లభించిందని, రైతులకు నాణ్యమైన సేవలు అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి ఆధ్వర్యంలో ఏఎంపీ చైర్ పర్సన్ సులోచక కృష్ణారెడ్డిని సన్మానించారు. నూతన పాలకవర్గం ద్వారా రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాంగారి జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్, బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, తంగెళ్లపల్లి మాజీ సర్పంచ్ గోవర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కును అందజేస్తున్న కిషన్ రెడ్డి

**మాడ్గుల, నవంబర్ 29 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన మండలంలోని ఆర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఆశిరెడ్డిపల్లిలో గ్రామానికి చెందిన ఈర్లపల్లి జగన్ ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కుల) శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కార్యనిర్వాన అధ్యక్షులు శిరసావాడ శ్రీనివాస్,కార్యకర్తలు మాజీ వార్డ్ సభ్యులు జంగయ్య కృష్ణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ సంబరాలకు బీఆర్ఎస్ సిద్ధం

**బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండావిష్కరణ**
**శంషాబాద్ తరలిన గులాబీ శ్రేణులు**



మీడియాతో మాట్లాడుతున్న ఎం.ఎస్.నటరాజన్

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** 2009లో కేసీఆర్ దీక్ష తర్వాత తెలంగాణలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో అప్పటి కేంద్రంలోని యూపీఏ సర్కార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తున్నట్లు ప్రటించారని దీంతో ఒక్కసారిగా తెలంగానలో సంబరాలు అంబరాన్ని అంటాయని అంతేకాదు కేసీఆర్ ఇమేజ్ తెలంగాణలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిందని, అందుకే నవంబర్ 29 తెలంగాణ ప్రజలకు ప్రత్యేకం అని బీఆర్ఎస్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్.నటరాజన్ అన్నారు. శుక్రవారం దీక్షాదివస్‌ను పురస్కరించుకొని పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు నటరాజన్ మాట్లాడుతూ 2004లో అప్పటి కాంగ్రెస్ పార్టీ తన ఉమ్మడి మేనిఫెస్టోలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని, దీంతో అప్పటి టీఆర్ఎస్, కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్నికల బరిలో దిగిందని తెలిపారు. ఆ తర్వాత వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ వాదాన్ని అణగదొక్కాలని చూశారని, దీంతో వైయస్ఆర్ వైఖరికి నిరసనగా కేంద్రంలో, రాష్ట్రంలోని ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ వైదొలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ దీక్షకు దిగిన నవంబర్ 29ని బీఆర్ఎస్ దీక్షా దివస్‌గా పాటిస్తుందన్నారు. గత 14 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ ఏడాది పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. ఇందులో భాగంగా శంషాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య నేతలు పాల్గొంటున్నారని, ఆ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, నాయకులు తాండ్ర వెంకట్ రెడ్డి, చీపిరి రవియాదవ్, మహిళ నాయకురాలు ఉమాదేవి, రాఘవేందర్, గుడ్డు యాదవ్, గుండు అశోక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులతో ఎంఈఓ

## గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత స్థాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహణ

**దుద్యాల్, నవంబర్ 29, ప్రభాతవార్త:** దుద్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వికారాబాద్ జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత మండల స్థాయి, స్థాయి నిర్ధారణ పరీక్ష దుద్యాల మండల శాఖ పక్షాన కె.రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు ప్రతి పాఠశాల నుండి మీడియం ప్రకారంగా ముగ్గురు విద్యార్థులు చొప్పున పాల్గొనడం జరిగింది. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హకీంపేట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుదురుమళ్ళ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి నిర్వహించే పరీక్ష ప్రశ్నాపత్రాలను గౌరవ ఎంఈవో విజయరామరావు సీల్ ఓపెన్ చేసి అందించడం జరిగింది. ఈ మండల స్థాయి పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ తెలంగాణ విద్యావంతుల వేదిక తరపున రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ ప్రోత్సాహక బహుమతులు, జామెంట్రీ బాక్స్‌లు, డిక్షనరీలు అందించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు ఆంగ్ల మాధ్యమం నుండి ముగ్గురు తెలుగు మాధ్యమం నుండి ముగ్గురు జిల్లా స్థాయికి ఎంపిక చేయబడతారని గణిత ఉపాధ్యాయ మండల శాఖ ఇంచార్జి రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయరామారావు, హకీంపేట్ పాఠశాల నర్సింలు, రవికుమార్, చెట్టు పల్లి తండా నుండి శ్యామల, రాములు, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతులను ఎస్టీ జాబితాలో చేర్చండి



ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** సంచార జాతులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ సంచార జాతుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షుడు గంద్ర వీరన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత శాసనసభలో సంచార జాతుల విషయాన్ని లేవనెత్తి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారని, తాము ఆర్థికంగా, సామాజికంగా ఎంత నష్టపోతున్నామో ఆయన గుర్తించారని, తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో రంగారెడ్డి జిల్లా సంచార జాతుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, నాయకులు ఒంటెద్దు రాంబాబు, పిట్టల దస్తగిరి, తదితరులు ఉన్నారు.

## రిజర్వేషనర్లలో నిబంధనలు సవరించాలి

**అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్**



మాట్లాడుతున్న యాదవ సంఘం నేతలు

**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా 2025 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పోటీ చేసే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి రాజకీయాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సంతృప్తినిచ్చే విధంగా అందరికీ సముచిత స్థానం కల్పించేందుకు కుల గణన జరిగితే తప్ప అవకాశాలు రావని, ప్రభుత్వం వెంటనే కులగణన జరిపి రిజర్వేషన్ల మార్పిడి చేసి, వాటి ప్రకారమే ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు గతంలో కంటే ఎక్కువ మంది పోటీ చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ గౌడ్, చీపిరి వెంకటేష్ యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మీ అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు

**కొడంగల్,నవంబర్ 29ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని వడ్డర్ గల్లీలో వెలసిన భూలక్ష్మీ దేవి అమ్మవారికి బోనాలతో ప్రతేయక పూజలు నిర్వహించారు.శుక్రవారం అమ్మవారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అమ్మవారికి బోనాలతో పూజలు నిర్వహించడం అనవాయితీ.అందులో భాగంగా వడ్డర్‌గల్లీకి చెందిన మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారి ఆలయ చుట్టూ ప్రదక్షిణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండి పిల్లాపాపలతో చల్లగా దీవించాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

## అదనపు నిధులు కేటాయించండి

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** అరకొర నిధుల కారణంతో ముందుకు సాగని ఎస్సీ మాల శ్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని స్థానిక చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య కమీషనర్ వసంతరెడ్డికి విన్నవించారు. శుక్రవారం కమీషనర్ ఛాంబర్‌లో కౌన్సిలర్ బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. 11వ వార్డులోని ఎస్సీ మాల స్మశాన వాటికకు ప్రహరి నిర్మాణం చేయాలని గతంలో రూ. 15లక్షలు కేటాయించి టెండర్లు పిలిచినట్లు వారు కమిషనర్‌కు తెలిపారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు పనులు చేయలేదని, అవే పనులకు మరో మూడుసార్లు రి టెండర్ పిలిచినా కూడా ఎవ్వరూ టెండర్లకు స్పందన రావడంలేదని వివరించారు. దీంతో ప్రహరి నిర్మాణం ముందుకు సాగాలంటే అదనంగా మరో 10లక్షలు కేటాయించి టెండర్లు పిలవాలని కోరారు. ఈమేరకు చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, బెకని శ్రీశైలంయాదవ్ వినతిపత్రం అందజేశారు.

## రైతులను రారాజులుగా చేయడమే లక్ష్యం

**పిఏసిఎస్ చైర్మెన్ పి,లక్ష్మారెడ్డి**



మాట్లాడుతున్న చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, నవంబరు 29, ప్రభాతవార్త:** రైతులను రారాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సొసైటిలో 392 మంది రైతులకు గాను రూ. 7,89 కోట్లు రుణమాఫి అయిందని, అందులో రూ.2,77 కోట్లు వారి ఖాతాలో జమ అయిందని, మిగతా రూ. 5.12 కోట్లు రావలసి ఉందని అన్నారు. ప్రస్తుతం కొత్తగా 185 మంది రైతులకు రూ.1.60 కోట్లు పంట రుణాలు ఇచ్చామని అన్నారు. రైతులు సంతోషంగా ఉండాలన్నదే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. కొందరు అధికారులు రైతులకు సహకరించడంలేదని, వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న రైతుల పండుగకు రైతులందరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజమౌళి, మాజీ యంపిటిసి శంకర్, రైతులు ప్రెంకుమార్, సొసైటి సిబ్బంది రాములు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

**మండల బిజెపి పార్టీ అధ్యక్షులు హరీష్‌గౌడ్**




బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**పెద్దేముల్, నవంబరు 29, ప్రబాతవార్త:** బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ మండల అధ్యక్షులు హరీష్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ హస్టళ్లలో విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందించడం వల్ల వారు అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం బాధకరమని అన్నారు. ప్రశ్నించే వారిని పోలీసులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించెవరకు వారి తరపున పోరాడానికి బిజెపి సిద్దంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదానకార్యదర్శి యాదయ్య గౌడ్, ప్రదీప్‌కుమార్, క్రిష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాములు యాదవ్ కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రభుత్వ చీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి**




బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 29, ప్రభాతవార్త:** పుల్లమోల్ల రాములు యాదవ్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ చీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం జనగాం మాజీ సర్పంచ్ పుల్లమోల్ల రాములు యాదవ్ మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాములు యాదవ్ మృతి చెందడం భాధకరమని అన్నారు. ఆయన మృతి పార్టీకి ఎంతో తీరనిలోటని అన్నారు. రాములు యాదవ్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు.రాములు యాదవ్‌తో తనకున్న సాన్నిత్యాన్ని గుర్తుచేసుకొని విచారం వ్యక్తంచేశారు. ఆయన వెంట రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్లలో వంటల పరిశీలన

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్**



**షాద్‌నగర్, నవంబరు 29 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని పలు హాస్టళ్లలో విద్యార్థులకు అందించే భోజనాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు తమ చెప్పుకునేందుకు విద్యాశాఖ మంత్రే లేరని, సంవత్సర కాలంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఉన్న బాధ్యత ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే ప్రభుత్వ పాఠశాలల బంద్ ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ నాయకులు శివ, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.